# లవ్ ఫ్రెండ్ లైకింగ్ ఆర్ నాట్ ఎలైక్

కుమారి బి. జ్యోతిర్మయి



విసుగ్గా సూటికేస్‌లోకి చీరలు సర్దు స్తున్నట్లు అనిపించి 'వస్తున్నా'నంటూ కుంటున్న శాంతికి ఎవరో పిలు తలుపులు తెఃచింది. ఎదురుగా కవ్విం

చిన మనిషిని చూచి విసుగుతోపాటు కోపంకూడా కనబడింది శాంత ముఖంలో.

"నీతో మాట్లాడాలని వచ్చాను శాంతి లోపలికిపద" అంటూ వినయ శాంతను దాటుతుంటూ లోపలకు వచ్చింది.

శాంత ప్రక్కకుజరిగి నిల్చున్నది.

"కాస్త ఆగివుంటే దొరికే దానివి కాదేమో ననుకుంటాను" సూట్ కేస్ చూస్తు అన్నది వినయ.

"యింకేమి చెప్పినా లాభంలేదు. నే నో నిర్ణయానికి వచ్చేశాను"

"అంటే"

"అంటేనా, లోపల వొకటి బయటకి వొకటి మాట్లాడే నైజంకాదు మాది. ముందు అమ్మవాళ్ళ దగ్గరకు. ఆ తర్వాత .."

"ఆ తర్వాత" అడిగింది వినయ.

"ప్లీజ్ యిప్పుడేమి అడగకు, అన్నయ్యకుచెప్పు ఈపెళ్ళి జరగదని"

"మీ అన్నయ్యకు నీవే చెప్పు"

"నేనా! నే చెప్పను. వొకటిచెప్తే యింకొకటి, అన్నయ్య దగ్గిర నేను అబద్ధ మాడలేను. ఆ వుత్తరములోని అమ్మాయి ఎవరని అడిగితే నేను చెప్పకుండా వుండలేను."

'ఆ అమ్మాయి ఎవరో తెలిసిందా"

"ఆ!"

"ఎవరు ?"

అసహ్యంగా వినయ వైపుచూసి 'నీవే' అన్నది శాంత.

"అమ్మయ్య" అన్నది నిదానంగా వినయ.

ఆమెవైపు కోపంగా చూచింది శాంత.

"అలా చూచినంతమాత్రాన వెళ్ళిపోతాననుకోవద్దు. యివాళ ఈ సంగతి చెప్పకపోతే రెండు పెళ్ళిళ్ళు చెడగొట్టిన పాపం నాకు చుట్టుకుంటుంది. యిలారా కూర్చో! లక్ష్మికి చెప్పేను వోవల్టిన్ కలుపుకురమ్మని నే చెప్పేది అంతావిను. అప్పుడు కూడా నీకోపం తగ్గకపోతే అలాగే చేద్దువుగాని" అన్నది వినయ.

మాట్లాడకుండా వినయవైపుచూస్తు నిల్చున్నది శాంత.

"లక్ష్మి యింకా రాలేదేమిటి వుండు. యిప్పుడే వస్తాను" అంటూ వెళ్ళిపోయింది వినయ.

ప్రొద్దున జగినదంతా శాంతకు గుర్తు రాసాగింది.

వదిన, అన్నయ్యలను చూటానికి బి. ఏ. పరీక్షలు రాసిన తను సెలవలకు వచ్చింది. 'మూర్తివచ్చి అలా వెళ్దామురండి' అన్నారు. డ్రస్ మార్చుకోవటానికి వదిన బీరువా తెరిచింది. ఏ చీర నచ్చక పై అరలో వెనకగా వున్న నల్లంచు తెల్లచీర తీసింది తను. చీరమడతలలోంచి ఏదో కవరు జారిపడింది. చేతిలోకి తీసుకున్నది తను. వదినకు ఎవరో వ్రాశారు. ఉత్తరాన్ని యింత భద్రంగా దాచిందేమిటి అనుకుంటున్న తన చూపులు ఫ్రమ్ మీద

పడ్డాయి. "మూర్తి, సెక్షన్ ఆఫీసర్.." మూర్తినుండి వదినకు వుత్తరమేమిటి అనుకుంటూ లోపలి కాగితాలు బయటకు తీసింది.

ఎప్పుడో మూడేళ్ళక్రితం, వ్రాసిన ఉత్తరము.

వసంత !

బహుశా నన్ను మర్చిపోయావేమో. కాని నాకు తెలుసు వ్రాత గుర్తుపడ్తావు. మొన్న బుద్ధవిహార్‌కు స్నేహితులతో పిక్నిక్ వచ్చాను. అక్కడ నువ్వు కనిపించావు. మొదట నాకళ్ళు భ్రమించాయనుకున్నాను. కాని నిన్ను నేను గుర్తు పట్టకపోవటమేమిటి. నువ్వే అని ఆ క్షణానే తెల్సుకున్నాను. వచ్చి పలకరిద్దామనుకున్నాను. కాని ఎందుకో రావాలనిపించలేదు. అంతలోకి రాజేశ్వరరావుగారు వచ్చారు నీ దగ్గరకు, ఏదో నీవు అన్నమాటకు ఆయన నవ్వుతున్నారు. వోడిపోయానని నాకు మారోమారు జ్ఞప్తికి వచ్చింది. ఆ ఊహనుండి తప్పించుకోవటానికి యింత దూరం వచ్చాను. ఉత్సాహమంతా పోయింది. అందరు 'ఉన్నట్టుండి అలా డీలాపడిపోయారేమిటి మూర్తి' అన్నారు. ఏమిలేదన్నాను. యింటికి వెళ్ళేను.

నీకు చాలా రోజులనుండి ఓ సంగతి చెప్పాలనుకుంటున్నాను. నీవు కోపగించుకున్నాసరే ఈ విషయము చెప్పక తప్పదు. నీ పట్ల నాకు అప్పుడే యిష్టత అనేది ఏర్పడుతున్నది. అదే యింకా కొంతకాలం జరిగివుంటే అలాగే ఓకరోజు యింటికి వచ్చేటప్పటికి మా యింట్లో నీ పెండ్లి శుభలేఖ యిచ్చివుంటే పిచ్చి ఎక్కేది. అలా ఏం జరగలేదు. నీవలా నీ పెండ్లి జరిగిన రెండో నెల్లో కాబోలు కాలేజికి వెళ్తూ కనిపిస్తే, పచ్చని మెళ్ళో నల్లపూసలు, ఎవరోకట్టిన మంగళ సూత్రముతో కలసి కనిపిస్తే. నాకేమనిపించిందో నిజం చెప్పనా, నిండుగా వున్నావని. కాని మన సంగతి తెలిసిన స్నేహితులంతా నిన్నేదో నేను మోసంచేసానని చాలసార్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్నారు. నాకు చాలా కోపం వచ్చింది. మాట యిచ్చి నంపుకునా సరే ఆ సంగతులన్నీ యిప్పుడెందుకు.

మనం స్నేహితులుగా ఎందుకు వుండకూడదు? అసలు స్నేహమేగా మనలను కలిపింది. ఈ ఊహ చాల రోజులుగా అనిపిస్తుంది నాకు. నీకు యిష్టమైతే, యిక్కడ వొంటరిగావున్న నాకు అప్పుడప్పుడు మీ కుటుంబానికి స్నేహితుడిగా మీ యింటికి రావాలని వున్నది. బహుశ ఈ వుత్తరము చూసి ఆశ్చర్యపోతావేమో ననుకుంటాను. అన్నట్లు రాజేశ్వరరావుగారు, నువ్వు హైద్రాబాద్ నుండి యిక్కడికి ఎప్పుడు వచ్చారు. నిన్న వెంకట్రావ్ కనపడి మీ అడ్రస్ యిచ్చాడు. అతనూ రాజేశ్వరరావూ

కో|ప్రొఫెసర్స్ అని కాబోలు అన్నాడు
ఉత్తరము వ్రాస్తావనుకుంటాను.

మూర్తి.

తనకు ముచ్చెమటలు పోశాయి. గుండెలమీదెవరో పిండినట్లనిపించింది. చీర, ఉత్తరము చేతిలోనుండి జారి పోయాయి. తను గదిలోకి వెళ్ళింది.

"మూర్తి పిలుస్తున్నాడు. డ్రస్ మార్చుకొస్తానన్నావుట. యిక్కడ కూర్చున్నావేమిటి" అడిగింది వినయ.

"నేను ఈవాళ వెళ్ళలేను, అతన్ని వెళ్ళిపొమ్మను" అన్నది తను.

"అదేమిటి"

"తల నొప్పిగా వున్నది."

కారు స్టార్టయిన చప్పుడు వినిపించింది. మూర్తి వెళ్ళిపోయాకన్న మాట. తనకు వున్నట్లుండి వో సంగతి గుర్తుకొచ్చింది. వదిన అసలు పేరు వసంత పెళ్ళిఐన తర్వాత పేరు మార్చుకున్నాడు అన్నయ్య. వదినపట్ల మనస్సంతా అసహ్యంతో నిండిపోయింది. వెంటనే యిక్కడినుంచి పారిపోవాలనిపించింది. యిక్కడికి రాకపోయినా బాగుండేది. పాపం అన్నయ్యకు యిదేమి తెలిసినట్టులేదు.


ఉదరాంతకి

చంటి పిల్లల సమస్త అనాసలు లివర్ అండ్ స్ప్లీన్సు వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును.

అమృత సంజీవినీ మాత్రలు

గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్త వ్యాధులు పోగొట్టి తల్లికి, గర్భస్థ శిశువునకు బలముకలిగించి సుఖ ప్రసవము సత్సంతానము కలుగజేయును.

శ్రీభుజంగరావ్వైద్యశాల

ప్రొప్రయిటర్స్ : ''భిషక్ శిరోమణి'' పొన్నాడ పేరయ్య అండ్ సన్స్

తాళ్ళరేవు ; తూర్పు గోదావరి జిల్లా.




అసలు తనకు మూర్తిని అన్నయ్యేగా పరిచయం చేసింది. అతన్నిచూస్తే అలా అనిపించిందా! అతని కళ్ళు చూచి గట్టిగా ఆడవాళ్ళవైపు చూడ లేడు అనుకోలా! యిప్పుడో మరి! అందులో ఎవర్ని? అన్నయ్య ప్రాణంగా ఎంచి. యిష్టపడి. కోరి చేసుకున్న వదిన్నా! అమ్మ మా పెద్ద కోడలని మురిపెంగా చెప్పుకునే ఆమెనా! తనకు తల దిమ్మెత్తినట్లు అనిపించింది.

అడుగుల చప్పుడుకు తలెత్తి చూచింది శాంత.

వినయకాదు ఏసంత నవ్వుతూ ట్రే క్రింద ఉంచి "ఆయన వచ్చారు. ఎవరోకూడా వున్నారు. వాళ్ళందరికి కాఫీ అవి దగ్గిరవుండి యివ్వమన్నారు. అందుకని ఆలస్యమైంది.... అన్నట్లు

వినోద్‌కు చెప్పేవుటగా టిక్కెట్టుబుక్ చెయ్యమని. ఫోన్ చేశాడు. అక్కర్లే దని చెప్పేను. ఇలా చూడకు మరి నే చెప్పేది విను. మీ అన్నయ్యతో కూడా ఆలోచించు. అప్పటికీ నీవు యిష్టపడకపోతే నీ యిష్టము వచ్చి నట్లు చెయ్యి సరేనా" అడిగింది వినయ.

సూటిగా ఆమె కండ్లలోకి చూచింది శాంత.

"నీకు యిష్టమని కాజాలు జీడి పప్పు తెచ్చాను. తీసుకో అన్నది వసంత."

శాంత మౌనంగా ప్లేట్లు ముందుకు జరుపుకున్నది.

"మూర్తి, మేము ప్రక్క ప్రక్కన వుండేవాళ్ళము. నా ఊహ తెలిసిన దగ్గరనుండి నాకు మూర్తి తెలుసు. అందులో వున్న స్నేహితులలో మొదటి వాడు, దగ్గరవాడు.

వాళ్ళ యింట్లో కాస్త అదోరకంగా వుండేది వాతావరణము. బాగా వున్న వాళ్ళే. ఎవరి అజమాయిషి సరిగా వుండేదికాదు యింట్లో. వాళ్ళ నాన్న గారు ఎప్పుడూ వ్యాపార రీత్యా ఎక్క డెక్కడో తిరుగుతుండేవారు. యింట్లో వున్న కాసేపు విసుగ్గా వుండేవాడు. యింట్లో విసుక్కున్నప్పుడల్లా మూర్తి నా దగ్గరకు వచ్చేవాడు. నిజానికి నేను మూర్తికంటే నాల్గేండ్లు చిన్నదాన్ని. నా దగ్గర బాధ అంతా మరిచిపోయిన వాడులా వుండేవాడు, అలా కలసి మెలసి తిరిగేము. మా స్నేహంకూడా పెరిగింది. మూర్తి కాలేజీలోకి వచ్చాడు.

అతను పెద్దవాడు అవుతున్నకొద్ది చాల మంచి వాడయ్యాడు. ఎవరు బాధ పడుతున్నా చూడలేని మనిషి. సినిమా లకు, షికార్లకు చాలసార్లు వెళ్ళేము. తనే ఖర్చుపెట్టేవాడు. యితరులకు యివ్వటములో ఆనందము పొందే వాళ్ళలో మూర్తి ఒకడు. యింతలో నేను కాలేజీలో చేరేను. మూర్తి ఫైన ల్‌లో వున్నాడు. కాలేజీలో కలసి కబుర్లు చెప్పుకుంటూ వెళ్ళేవాళ్ళము. అత్తయ్య, మామయ్య అంటూ మా యింట్లో తిరిగేవాడు.

మూర్తి నాతో తిరిగే తీరు చూచి నా స్నేహితురాళ్ళు "అతనికి నీవంటే ప్రేమ" అంటూ ఏదో అనేవారు. వాళ్ళముందు ఏమోలే అనిపించినా, ఒంటరిగా వున్నప్పుడు నిజమేనేమో అనిపించేది. అందులో ఎవరిమాట వినడనుకునే మూర్తి నా మాట కాదనే వాడు కాదు. ఒకరోజు మామూలుగానే వాళ్ళయింటికి వెళ్ళేను. ఉన్నట్టుండి మూర్తిచెల్లెలు నన్ను "మా మూర్తి అన్నయ్యను...." అంటూ నవ్వ సాగింది. అప్పటికే లోలోపల ఆ ఊహ నాలో బాగా వున్నది. అందుకే సిగ్గులాం టిది ఏదో కమ్ముకోగా మెల్లగా "అవును" అన్నాను.

ఆ సంగతి మూర్తి రెండు రోజుల తర్వాత నన్ను అడిగేడు.

"నీ యిష్టం" అన్నాను నేను.

"నీ వంటే నాకు చాల అభిమానం.... మనం తప్పకుండా పెండ్లి చేసుకుందాము" అన్నాడు మూర్తి.

ఆ తర్వాత అతనితో కలసి తిరగటము ఎక్కువైంది. అతని స్నేహితులు, నా స్నేహితురాళ్ళు నన్ను, కలిపి ఆటలు పట్టించేవాళ్ళు. కలసి పిక్నిక్‌లకు వెళ్తే కావాలని మా యిద్దరిని విడిచి వెళ్ళేవాళ్లు. అతను నన్ను దగ్గిరకు తీసుకుంటాడని అనుకునేదాన్ని. మరి అప్పట్లో చదివిన పుస్తకాలన్నింటిలో అలావుండేవి. అటువంటిదేమీ చెయ్యక పోగా దగ్గిరకు జరిగితే నవ్వి "అలా కూర్చో! అందంగా వున్నావు" అనేవాడు. తిరిగి వచ్చినవాళ్ళు మా వైపు చిలిపిగా చూచేవాళ్లు.

కథలలో చదివినట్లు, సినిమాలలో చూసినట్లు నాకు అతనితో వొంటరిగా వుండాలని, నా వాడని పదేపదే సిగ్గుగా అతనితో చెప్పాలని అతని గుండెలపై చెవిపెట్టి అతని నిండు గుండె ఏమంటున్నదో వినాలని, కలసి దేశాలు తిరగాలని ఏవేవో ఊహలు ఉండేవి. మూర్తి కలసి ఫొటో తీయించుకోవటానికే వొప్పుకోలేదు.

నేను ఉత్తరాలు వ్రాస్తే "నీవు ఉత్తరాలు బాగా వ్రాస్తావు. నాకు చేతకాదు" అనేవాడు. కాని నాకు తెలుసు అతని అంత చక్కగా ఉత్తరాలుచాలా తక్కువమంది వ్రాయగలరు. చక్కటి తెలుగు వ్రాస్తాడు మూర్తి.

ఒకసారి స్నేహితులంతా మా యిద్దరిని కావాలని వొకగదిలో వదిలి వెళ్ళేరు. కబుర్లు చెప్తూ చెప్తూ లేచి వెళ్లిపోయారు. ముందు అనుకున్నారు కాబోలు. చూస్తే ఎవ్వరూ లేరు. తలుపుకు బయటగడియకూడా పెట్టేరు, మూర్తి నవ్వుతూ "వెధవలు,రానివ్వు. బుద్ధి వచ్చేదాక తన్నాలి" అన్నాడు.

వొంటరిగా మూర్తితో గదిలో వున్నాననే ఊహ నన్ను వివశురాల్ని చేసింది. నాకు బాగా గుర్తు. అటువంటి సన్నివేశం నాకు నేను తెలియని మూర్తితో అనేక సార్లు వూహించుకున్నాను. మూర్తి నా చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. నేను కళ్ళు మూసుకున్నాను. కళ్ళు తెరిస్తే మూర్తి కళ్ళు నవ్వుతున్నాయి. "చాలా బాగున్నావు సంతా, ఈఅందమంతా నాదన

---

"ఏరా అబ్బాయ్! మళ్ళీ నిన్నరాత్రి మీ ఆవిడా నువ్వూ మాటా మాటా అనుకున్నారట"

"లేదు బాబాయ్! నేను అనుకున్నాను. మా ఆవిడ అంది"

టానికి యింకా కొంతకాలం గడవాలి" అన్నాడు. నా భుజాలమీద చేతులువేసి "ఇలారా కూర్చో" అంటూ మంచం వైపు నడిపించాడు.

నా ఊహ నన్ను వణికేలా చేసింది. నాకు వరసకు వదిన ఐన ఆమె నాకు ఆ రోజు గురించి చెప్పిన విషయం నన్ను కదిలించి వేస్తున్నది. మూర్తి నవ్వుతూ అన్నాడు "ఈ ఏడాదితో డిగ్రీ వస్తుంది. యింకా రెండు సంవత్సరాలు వోపిక పట్టాలి. యమ్. ఏస్. సి. కాగానే ఎక్కడో అక్కడ జాబ్ రాక పోదు. రాగానే ఛలో కాశ్మీరు."

నేను తలెత్తి మూర్తి వైపు చూడలేక పోయాను.

"నిద్ర వస్తున్నదా" అడిగేడు మూర్తి.


అప్పుడు నా వయస్సు పదహారు. మూర్తికి ఇరవై కాబోలు.

మూర్తి, సెలవలకు బెంగుళూరు వెళ్ళాడు. ఉన్నట్టుండి నాన్నగారు వొకరోజు మీ అన్నయ్య సంబంధం తెచ్చారు. ఆ రోజే మీ అన్నయ్య వచ్చి చూచారు. చిత్రం చెప్పనా మీ అన్నయ్యను చూస్తున్నప్పుడు మూర్తి గుర్తుకు వస్తాడనుకున్నాను. అలా జరగలేదు. యింకొకరు నన్ను వళ్ళంతా కళ్లు చేసుకుని చూస్తే సహించలేననుకున్నాను. మరి మీ అన్నయ్య చూస్తే సిగ్గుపడ్డాను. ఆలోచించినకొద్దీ మీ అన్నయ్యవైపు సరిగా చూడలేదనిపించింది. అప్పటికి


## తెల్లపొడలకు ఉచిత వైద్యం

పడిన శ్రమకు తగ్గఫలితం వుండకపోదు అంటారు పెద్దలు. అనేక సంవత్సరాలు శ్రమపడి పరిశోధనలుచేసి తెల్లపొడల నివారణకు గట్టి ఔషధాన్ని కనుగొన్నాము. ఈ మందు ఒక్కసారి వాడినా ఫలితం వెంటనే కనిపిస్తుంది మీరు ఒక్కసారి వాడిచూడండి. ఎంతబాగా పని చేస్తుందో మీకే తెలుస్తుంది పేలాది ప్రజలు దీన్ని ఉపయోగించి లాభం పొందారు ప్రచారంకోసం ఒక మోతాదు మందు ఉచితంగా పంపుతాము. వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి. నకిలీ మందులనువాడి మోస పోకండి.

**Western India Co, (J V.) P. O. Katri Sarai (Gaya)**




ఆయన ఫారిన్ వెళ్తున్నారన్నారు. వెళ్తూ భార్యను వెంట తీసుకొని వెళ్ళాలనుకుంటున్నానని, నేను తనకు నచ్చానని వీలున్నంత త్వరలో లగ్నం చూడమని అన్నారని అమ్మ ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవుతూ చెప్పింది.

మూర్తికి అన్యాయం చేస్తున్నానా అనిపించింది. మూర్తికి, నా చెల్లెలి చేతవుత్తరము వ్రాయించాను.

లగ్నాలు పెట్టుకున్నారు. లగ్నానికి నాలుగు రోజులముందు మూర్తి కనిపించాడు. "ఏమిటిది వసంతా" అన్నాడు. ఆ గొంతులో ఆ మాట అనేటప్పుడు చాలా [illegible]ంటాయని వూహించుకున్నాను. కాని చాలా మామూలుగా వున్నది.

నేనేమి మాట్లాడలేదు

కూర్చీలోంచి లేచి ఎదురుగావున్న

కిటికిలోంచి బయటకు చూస్తూ నిల్చున్నది వసంత.

శాంత మాట్లాడకుండా వసంతను చూస్తు కూర్చున్నది.

మూర్తి అన్నాడు "మీ నాన్నగారికి మన సంగతి తెలియదా" అని.

"తెలుసో తెలియదో నాకు తెలియద"న్నాను.

"నాన్నగారితో మాట్లాడనా" అన్నాడు మూర్తి.

"నీయిష్టం" అన్నాను నేను.

మూర్తివచ్చి నాన్నగారితో మాట్లాడేడు,

నాన్నగారు నన్ను పిలిచి "ఏమిటమ్మాయి యిది నిజమేనా" అని అడిగేరు.

నేనేమీ మాట్లాడలేదు.

"ముందు తెలిసివుంటే బాగుండేదమ్మా. అంతా అయిపోయింది. మరి యిప్పుడు నీకు యిష్టములేని సంబంధము చెయ్యటములేదుకదా" అన్నారు నాన్నగారు.

నేను మాట్లాడకుండా వూరుకున్నాను,

మూర్తి బాధపడతాడేమో అనిపించింది. స్నేహితురాళ్ళతో అదే అన్నాను, అతను కనిపించడము మానివేశాడు. నాన్నగారిని తిడుతూ వుత్తరాలు వచ్చాయి. అవి మూర్తి వ్రాశాడనుకున్నారు మా యింట్లో. మూర్తి స్నేహితులు కొందరు మీ అన్నయ్యగారితో, నాకూ మూర్తికి వున్న సంబంధము చెప్పేరట. యిదంతా మీ అన్నయ్య నాకు తర్వాత చెప్పేరు. నాన్నగారికి యిదంతా తెలిసి మూర్తి చేశాడనుకొని మూర్తిని నేను వింటూండగా చాలాసార్లు తిట్టేరు. అప్పుడు మాత్రం మూర్తిని గురించి బాధపడ్డానుకూడా.

అంతలో ఆయన, నేను కలిసి అమెరికా వెళ్ళేము. మూర్తి గురించిన ఆలోచనలు చాలా తక్కువగా వచ్చేవి. అవి మూర్తి పెద్ద ఉద్యోగము చెయ్యాలని పేరు ప్రతిష్ట సంపాదించాలని వుండేవి. ఇంతలో యిక్కడికి వచ్చాము. సుధ రాజుతో సరిపోయింది నాకు.

ఒకరోజు వున్నట్టుండి నీవు వ్రాసిన ఉత్తరం వచ్చింది మూర్తిదగ్గిరనుంచి ఆయనకు చెప్పేను. "అన్ని చూద్దామన్నారు" ఆయన.

ఈ పదేళ్ళలో బాగా మారాడు మూర్తి. ఆయన, మూర్తి చాలా కాలంగా తెలిసినవారిలా పలకరించుకున్నారు. సెలవలు వున్నప్పుడు యిక్కడకు వచ్చేవాడు. నాకు అతన్ని స్నేహితుడిగా తీసుకోవటానికి అట్టే కాలం పట్టలేదు. అతన్ని దగ్గిరగా చూస్తూకూడా అతన్ని పోగొట్టుకున్నాననే వూహాగాలేదు నాకు. కారణము ఏమిటో తెలుసా శాంతా! మా యిద్దరి

పరిచయము చాలా చిన్నతనంలో జరిగింది. ఒకరిపట్ల వొకరికి యిష్టత అనేది ఏర్పడుతున్నది. దానికి మా మనస్సులలో స్థిరత్వము యింకా చిక్కని స్థితిలో మీ అన్నయ్యతో నా పెండ్లి జరిగింది. అలా విడిపోయాము. అందుకనే అంతగా బాధపడలేదు.

అంతలో నీవు వస్తున్నావని వ్రాశావు, ఆ రోజు నీకు గుర్తుండే వుంటుంది. స్టేషన్‌కు మూర్తి కారులోనే వచ్చాము మేము.

మూర్తి 'ఎవరు ఈ అమ్మాయి' అని అడిగేడు దారిలో. మూర్తి ఏ ఆడపిల్ల గురించి ఆసక్తి చూపటము నాకు తెలియదు.

అందుకే "ఏం విశేషము" అన్నాను.

"ఏంలేదు" అంటూ నవ్వేడు.

"మాట్లాడనా" అన్నాను.

"నీ ముఖమో" అన్నాడు.

కానీ నాకు తెలుసు. అతను నీవైపు చూచే చూపు, నీ వివరాలపట్ల ఆసక్తి, అన్నీ గమనించి, పార్టీలకు, సినిమాలకు ఏదో వంకన ఎగగొట్టి మీరు కలిసి తిరిగేలా చేశాను.

మీ అన్నయ్య అడిగితే "నీఇష్టం" అన్నావుట

మూర్తితో మాట్లాడితే "ఆమెకు యిష్టమేనా" అని అడిగేడుట.

అందరు యిష్టపడ్డారు.

మూర్తి మంచివాడు శాంతా. అటువంటివాడు దొరికినందుకు నీవు సంతోషించాలి. అతను, నేను చాల మంచి స్నేహితులము. అతను నా స్నేహితుడైనందుకు నేను గర్వపడతాను శాంత. మీ అన్నయ్యకూడా అంతే. ఈమూడు నెలలలో అతను, నీవు చాల దగ్గరగా వచ్చారు. అదికూడా నీవు అబద్ధమనలేవు. మీ నాన్నగారికి వ్రాస్తే "అతనికి ఏమి తక్కువని నేను అభ్యంతరము చెప్తాను" అన్నారుట.

నీవు కాదన్నావా మూర్తి బాధపడతాడు. అందరూ బాధపడతారు, నేను ముఖ్యంగా. కారణం చెప్తానుకూడా. అతను (మూర్తి) ముందు నన్ను చేసుకుంటానని నాతో అన్నాడు. అది అలా అయింది. మాట యిచ్చి చేసుకోలేక పోయానని అతని బాధ. నేను మీ అన్నయ్యను చేసుకుంటే అతను బాధపడతాడేమోనని నా బాధ. మా ఇద్దరి మధ్య వుండేది ప్రేమే నంటావామరి కాదు శాంతా ప్రేమ అనేదాన్ని ఆ భావాన్ని ప్రేమించామేమో మరి. అసలు నా వుద్దేశ్యము అప్పట్లో మా యిద్దరి మధ్య వున్నది ఆకర్షణ (లైకింగ్) అనాలి. అది అనురాగం (లౌ) కాదు. ఆ రెంటికి సంబంధం లేదుకూడా. దే ఆర్ నాట్ ఎ లైక్. శాంతా యిప్పుడు నీవు ఆలోచించుకో. మీ అన్నయ్యతో యిదంతా చెప్పు. అతన్ని కాదంటే నీవు పోగొట్టుకుందేది నాకు బాగా తెలియదుకాని మూర్తి మటుకు చాల బాధపడతాడు. ఈసంగతి తెలియకముందుదాక అతను నీవాడై

నందుకు సంతోషించినదానివి. అతను బాధపడటము సహిస్తావా? ఆలోచించుకో. నీ నిర్ణయముమీద ఆధారపడి వున్నదిమరి.

నీ పెండ్లి ఆగితే ఇందిర పెండ్లి ఆగుతుంది. పెద్ద దానివి నీకు చెయ్యకుండా నీ చెల్లెలి పెండ్లి చెయ్యరు కదా, యింతకంటే నేనేం చెప్పను" అన్నది వసంత.

• • •

శాంత, మూర్తి కాశ్మీరు వెళ్ళిన రాత్రి వినయను దగ్గిరకు తీసుకుంటూ రాజేశ్వరరావు అన్నాడు "నీకో ఛాన్సు పోయింది తెలుసా" అని.

"ఏమిటి" అడిగింది వినయ [వసంత]

"శాంత దగ్గిర. మూర్తి గురించి వదినగా సరసాలాడే ఛాన్సు పోయిందిగా" అన్నాడు రాజేశ్వరరావు.

అతని కళ్ళలోకి క్షణం చూచి అన్నది "మంచి ఛాన్సు కొట్టేసుగా అంతకంటే"

•••


మీ ముఖమును సంపత్తిని అశ్రద్ధచేయకండి.





నిటాల్

మెడికేటెడ్ మొటిమల మందు

• సూక్ష్మజీవులు, ఇతర చర్మ వ్యాధులను కలిగించు 'ఫంగస్'ను కలుగనీయదు.
• ముఖము మీద మచ్చలు, ... కలుగనీయదు.
• నిటాల్ మాత్రమే చర్మము ... 'ఏ' ... చర్మ ... లేకుండా ... చేయును.

అన్ని ప్రఖ్యాతమయిన కెమిస్టుల అంగడులలోను దొరకును

ఉత్పత్తిదారులు:
కొచ్చిన్ పామ్ (ప్రై) లిమిటెడ్,
తొంబాయి-26, కొచ్చిన్-2

నిషాక్

చెవి చుక్కలు

తామర మందు




శాస్త్రయుక్తముగా చేయబడినది. ఇతర చర్మవ్యాధులలో కూడ పనిచేయును.

• గులివిని కరిగించును
• అంటువ్యాధులను ... చును
• నొప్పిని పోగొట్టును
• వినుటను వృద్ధిచేయును
నిత్యము ఉపయోగించినను ఏ విధమయిన హాని కలుగదు.

• మరక అవనీయదు
• మందిదు
• త్వరితముగా నమ్మికగా పనిచేయును
• సువాసన కలది

డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు గణపతి అండ్ కంపెనీ,
పోస్టుబాక్సు నం. 1986 మద్రాసు-1